


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 1 జూన్ 2025 | పేజీలు 8


## జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల మేజర్‌న్యూస్:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పట్టణ కేంద్రంలోని స్మృతి వనం, పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలని, సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. బాలభవన్, పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓకు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, ఏఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి మొగులయ్య, తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టించారు

**- కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు**

**- పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించారు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో పదవతరగతి పాసైన విద్యార్థులకు ఎమ్మెల్యే సౌజన్యంతో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి భారీగా విద్యార్థులు వచ్చారు. ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో మీరు సాధించిన ఫలితాలు కార్పోరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో సమానంగా వచ్చాయని ఆయన చెప్పారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడం, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందించడంతో 45% ఉన్న ఫలితాలు ఒకేసారి 20 నుంచి 30 % పెరిగాయని ఆయన తెలిపారు. ఈసారి మరింత శ్రద్ధ వహించి ఎఎంఓ, సిఎంఓ, ఎంఇఓ, డిఇఓలను కోఆర్డినేషన్ చేయడంతో గతంలో కంటే మెరుగ్గా ఉత్తీర్ణత శాతం పెరిగింది అని ఆయన చెప్పారు. ఇంకా కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, అలాంటి పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తప్పకుండా దినపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని, పత్రికలు చదివితే ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని, ఆయన చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పిస్తే అత్యున్నతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని ఆయన చెప్పారు. గత విద్యా సంవత్సరం మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలు ఆధ్వర్యంలో ఇచ్చిన ఎప్సెట్ మరియు నీట్ కోచింగ్ పొందిన విద్యార్థులకు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మరియు ఫార్మసీలలో 114 మందికి రాష్ట్ర స్థాయి ర్యాంకులు వచ్చాయని, వచ్చే విద్యా సంవత్సరం రెండింతలు ర్యాంకు మన మహబూబ్‌నగర్ బిడ్డలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మన మహబూబ్‌నగర్ బిడ్డలకు కాస్త ప్రోత్సాహం ఇస్తే చాలు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆయన చెప్పారు. రానున్న రెండు సంవత్సరాలు చదువుపైన శ్రద్ధ వహించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా తప్పక కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం 500 మార్కులు పైన వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఇఓ ప్రవీణ్ కుమార్, డిఐఇఓ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు దూరంగా ఉండండి - ఆరోగ్యంగా జీవించండి

**- ప్రపంచ పొగాకు వ్యతిరేక అవగాహన ర్యాలీ**

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వైద్య సిబ్బంది అందరిచే పొగాకు ఉత్పత్తులు వినియోగించనని, మరియు స్నేహితులు, కుటుంబసభ్యులు, పరిచయస్తులందరికీ పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా అవగాహన కలిగిస్తానని, పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. పొగతాగడం, పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైని, తంబాకు, జర్దా తదితర ఉత్పత్తులను వినియోగించడం వలన శరీరంలో రక్తనాళాలు, మెదడు, గుండె, జీర్ణ వ్యవస్థ తదితర అవయవాలపై దుష్ప్రభావం కలుగుతుందని ముఖ్యంగా కౌమార దశలో స్నేహితులు, సహచరులు, పరిసరాల ప్రభావం వల్ల సరదాగా ప్రారంభమై, వ్యసనంగా మారుతుందని, విద్యార్థి దశలోనే పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభాల గురించి అవగాహన కలిగించాలని ,ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కోట్పా యాక్ట్ 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయరాదని, 18 సంవత్సరాలలోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు, పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపు పొగాకు అమ్మడం నిషేధమని పొగాకు ఉత్పత్తిలో వినియోగించడం మానాలనుకునేవారు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సైకియాట్రిస్ట్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, టీకా కరణ అధికారి డాక్టర్ రవి కుమార్, పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వాణి, ఇన్ సిడి నోడల్ పర్సన్ విజయ్ కుమార్, మల్లేష్, ఎంఎల్‌హెచ్‌పిలు నీరజ్, పర్యవేక్షణ సిబ్బంది ఆర్ శ్రీనివాసులు, రాజేష్, వై శ్రీనివాసులు, ఫసిఒద్దీన్, జ్యోతి, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ సురేష్, డివి ఎల్ఎం కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గింజనూ సేకరిస్తాం

**- రైతుల నుండి ట్రాన్స్‌పోర్ట్ యజమానులు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాల్లో ప్రతి గింజా ను సేకరించి తరలించే ప్రక్రియను వేగవంతం చేస్తామని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు శనివారం గోపాలపేట తల్పనూరు రేవల్లి చిర్కపల్లి సాకలపల్లి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి లారీ డ్రైవర్లు లేదా యజమానులు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు త్వరలో ధాన్యం తరలించే ప్రక్రియన వేగవంతం చేస్తామని ఎక్కువ సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి దాన్ని త్వరగా తరలిపోయేలా చూస్తున్నామని తెలిపారు ధాన్యంపై టార్ఫిన్లు కప్పి వర్షం నుండి కాపాడుకోవాలని రైతులకు సూచించారు రైతులు ఎవరికి ఎటువంటి అదనపు డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని ఆయన వివరించారు రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో విక్రయించుకోవాలని సూచించారు రైతుల ప్రయోజనాలు కాపాడడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని చెప్పారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
1 జూన్ 2025

## అధ్యాపకుని పై చర్యలు

### - పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ

**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఆన్లైన్ మూల్యాంకనం సజావుగా కొనసాగుతుండగా, శుక్రవారం తీవ్ర పరిణామం చోటు చేసుకుంది. వనపర్తి పట్టణంలోని డబ్లుసిసిఎం డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకుడు, ఆన్లైన్ మూల్యాంకనంలో నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తించారు. ఆయన, ఒక విద్యార్థిని పాస్ చేయమంటూ రాసిన మెసేజ్ ను ఫోటో తీసి మీడియాకు పంపినట్లు సమాచారం. ఈ చర్యపై స్పందించిన పరీక్షల నియంత్రణాధికారి డా. కె. ప్రవీణ మాట్లాడుతూ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, విచారణ కొనసాగుతుందని, నివేదిక వచ్చాక ఇందులో పాల్గొన్న బాద్యులపై చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం అతన్ని బ్లాక్లిస్ట్ చేర్చామని తెలిపారు.ఇకపై అతన్ని ఎలాంటి మూల్యాంకన పనులకు అనుమతించమని స్పష్టం చేశారు.అలాగే, లిఆన్లైన్ మూల్యాంకనంలో నిబంధనలు ఉల్లంఘించే వారు ఎవరైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.విద్యా నిబద్ధతకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదని పాలమూరు యూనివర్సిటీ స్పష్టమైన సంకేతం అందించింది.

## పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాఠశాలలు పున: ప్రారంభం నాటికి అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం తన ఛాంబర్ లో విద్యాశాఖ అధికారులతో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. విద్యా సంవత్సరం ప్రారంభం వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందుబాటులో ఉంచాలనీ ఆమె ఆదేశించారు. అలాగే బడిబాట, ఇతర విద్య కార్యక్రమాలపై ఆమె విద్యాశాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, జి సి డి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జడ్చర్లకు రెండు సబ్ స్టేషన్ల మంజూరు

### - జడ్చర్ల మండలం పెద్దపల్లి , మిడ్జిల్ మండలం మున్ననూరు గ్రామాలలో ఏర్పాటు
### - రూ 7.17 కోట్లతో రూపుదిద్దుకోనున్న కొత్త విద్యుత్ ఉప కేంద్రాలు - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజవర్గంలో కరెంట్ సమస్యలు తగ్గనున్నాయి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే 9 సబ్‌స్టేషన్‌లు ఉండగా మరో రెండు కొత్త 33/11% ఎజ% సబ్ స్టేషన్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ సబ్ స్టేషన్ లు మిడ్జిల్ మండలంలోని మున్ననూరు, జడ్చర్ల మండలంలోని పెద్దపల్లి (చిన్నపల్లి) గ్రామాలలో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి (చిన్నపల్లి) గ్రామాలలో ఏర్పాటుచేసే సబ్ స్టేషన్ ను రూ 3.56 కోట్ల వ్యయంతోను, మిడ్జిల్ మండలంలోని మున్ననూర్ రూ.3.61 కోట్ల వ్యయంతోను నిర్మించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జడ్చర్ల నియోజకవర్గంలో ఇదివరకే 9 సబ్ స్టేషన్ లు మంజూరు కాగా, ఇప్పుడు కొత్తగా మంజూరైన రెండు సబ్ స్టేషన్ లతో కలిపి నియోజకవర్గానికి కాంగ్రెస్ హయాంలో వచ్చిన సబ్ స్టేషన్ ల సంఖ్య 11 కు పెరిగింది. దీంతో నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తీరనున్నాయని అన్నారు.

## నేడు గాంధీభవన్‌కు తరలిరండి

### - జడ్చర్ల నియోజకవర్గ టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** టీపీసీసీ క్రమశి క్షణ కమిటీ చైర్మన్ గా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లురవి పదవి స్వీకరణకు జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తరలిరావాలని జడ్చర్ల నియోజకవర్గ టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లు రవికి ఆయన పత్రికాముఖంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎంపీ మల్లు రవి, కమిటీ సభ్యులు గాంధీ భవన్ లో పదవి బాధ్యతలు స్వీకరిస్తారనీ, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

## ప్రజలు ఆర్థిక వ్యవహారాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

### - ఆర్థిక అక్షరాస్యత బాల్య వివాహలపై ఉపాధి హామీ కార్మికులకు అవగాహన
### - మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ



**పెద్ద మందడి మేజర్ న్యూస్ :** ప్రజలు ఆర్థిక వ్యవహారాలపట్ల అవగాహన పెంచుకోవాలనీ కుటుంబ పోషణ, వ్యాపారాలు, ఇతర ఖర్చులపై క్రమశిక్షణ పాటిస్తూ పొదుపుకోసం కృషి చేయాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారిత కేంద్రం అధ్వర్యంలో శనివారం పెద్ద మందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని, రైతులు, మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుకన్య సమృద్ధి యోజన, జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు ఇస్తున్న ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత సమాజానికి కృషి చేస్తామని ఉపాధి హామీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర శేఖర్ గౌడ్, శాంతన్న, ఉపాధి హామీ కార్మికులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి - ఏబీవీపీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నేడు వనపర్తి నగరంలోని యం వై ఎస్ బ్యాంకెట్ హాల్ లో రెసోనెన్స్ స్కూల్స్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్‌ని అడ్డుకోవడం జరిగిందని. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ కుమార్,జ్ఞానేశ్వర్,అన్నారు.వారు మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన కార్పొరేట్ విద్యాసంస్థ ధనార్జనే ధ్యేయంగా,కాసుల కక్కుర్తి కోసం విద్యార్థులను వేధిస్తున్న రెసొనెన్స్ (రెసినాన్స్ స్కూల్ ) స్కూల్స్ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులను మభ్యపెడుతూ టాలెంట్ టెస్టుల పేరుతో పరీక్షలు నిర్వహించడాన్ని ఏబీవీపీ అడ్డుకోవడం జరిగిందని ఇలాంటి టాలెంట్ టెస్ట్ లను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే (ది రైట్ అఫ్ చిల్డ్రన్ టూ ఫ్రీ మరియు కంపల్సరీఎడ్యుకేషన్ యాక్ట్, 2009) పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009,సెక్షన్ 13 (1) ప్రకారం ప్రతి విద్యార్థికి ఎలాంటి క్యాపిటేషన్ ఫీజు కానీ పెనాల్టీ లేకుండా అడ్మిషన్ ఇవ్వాలని మరియు ఆర్ టిఇ 2009 సెక్షన్ 3 (1) ప్రకారం విద్యార్థుల మేధస్సును అంచనా వేయడానికి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం, ఇంటర్వ్యూలు పెట్టడం నిషేధం,కానీ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతి లేకున్నా,ప్రభుత్వ నిబంధనలు అనుసరించకుండా నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.టాలెంట్ టెస్టుల కారణంగా విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన విద్యార్థుల్లో అంతరాలు ఏర్పడి నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది.ఇది భారత రాజ్యాంగంలోని సమానత్వం అనే స్ఫూర్తికి విరుద్ధం. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టాలెంట్ టెస్టుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని,వాటి గుర్తింపును రద్దు చేయాలని వనపర్తి యంఇఒ,డిఇఒ లకు పిర్యాదు చేయడం జరిగింది. విద్యాశాఖ అధికారులకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకుల్లు్నేహవర,నగర ఉపాధ్యక్షులు బంటి, నితిన్, విష్ణు, చందు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ కేంద్రాల్లో ఇంక్రిమెంట్ నిరసన కార్యక్రమాలు



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకులకు రావలసిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కుట్రలు చేస్తున్న కొంత మంది వ్యక్తులకు వ్యతిరేకంగా ఈరోజు మే 31, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మే 31 మరియు జూన్ 1 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంక కేంద్రాల వద్ద, నల్ల బ్యాడ్జిలతో, నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్స్ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. 20 సంవత్సరాల పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ గా పని చేస్తూ, జీవో నెంబర్ 16 ప్రకారం మే 3, 2023వ సంవత్సరంలో రెగ్యులర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల విధులు చేపట్టడం జరిగిందని గత సంవత్సరం మొదటి సంవత్సరం వార్షిక ఇంక్రిమెంట్ తీసుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం మే 4వ తేదీతో ఎటువంటి రిమార్కులు లేకుండా రెండు సంవత్సరాల ప్రొబిషనరీ పిరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ఈ నేపథ్యంలో పై అధికారుల నుంచి ఎటువంటి లిఖిత పూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ, కొంత మంది వ్యక్తులు దురుద్దేశంతో కుట్ర పూరితంగా వాట్సాప్ మెసేజ్‌లతో నూతన అధ్యాపకులకు సహజంగా రావలసిన రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయకుండా కుట్రలు పన్నారని, ఈ వ్యక్తులే గతం నుంచి కూడా ఇంటర్ విద్యను శాసించాలని, రాజంగేతర శక్తులుగా మారారని, బినామీలుగా మారి ఇంటర్ విద్యను గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తున్నా రని, వీరి కుట్రలు నిరసిస్తూ ఈరోజు మే 31 నాడు, జూన్ 1 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో నల్ల బ్యాడ్జిలు, నల్ల చొక్కాలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలియ జేస్తామని, జూన్ 1వ తేదీ నాడు లంచ్ అవర్‌లో ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో క్యాంప్ ఆఫీసర్లకు, రెండవ వార్షిక ఇంక్రిమెంట్ గురించి వినతి పత్రాలు అంద జేస్తామని , %ఖీ=24, ఖీ=26. ఖీ=%31, ఏపీ సభ ఆర్డినేట్ సర్వీసు రూల్1996, రూల్ నెంబర్ 18 ప్రకారం, రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారి రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయాల్సిందేనని ప్రొఫెషనరీ డిక్లరేషన్ వంటి మొదలైన కార్యక్రమాలు చేపట్వాల్సిన బాధ్యత యజమానిది, కానీ పనిచేసే ఉద్యోగిది కాదని తెలుపుతూ, ఈ విషయంపై గత సంవత్సరం నుంచి ఇంటర్ విద్యాధికారులు దృష్టికి తమ సంఘం ద్వారా తెలియ జేయడం జరిగిందని తెలుపుతూ, ఇంటర్ విద్యా ఉన్నతా ధికారి ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ, కొన్ని కళాశాలలో నూతన అధ్యాపకులకు రెండవ వార్షిక ఇంక్రి మెంటును ఎలాంటి ఇబ్బందీ లేకుండా చేసిన ప్రిన్సిపాల్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గజిటెడ్ లెక్చరర్స్ వివిధ సంఘాల నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని సి కృష్ణయ్య తెలియజేశారు

## నేటి నుండి అప్పంపల్లిలో వైద్య సేవలు : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, చిన్న పిల్లల ఆసుపత్రి తరలింపు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రస్తుతం నారాయణపేట కూరగాయల మార్కెట్ సమీపంలో నడుస్తున్న ప్రభుత్వ జనరల్ దవాఖాన భవనం దెబ్బతిన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ధ్రువపరిచారు. కావున ప్రజల భద్రతా, సంక్షేమం దృష్ట్యా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉన్నత అధికారుల ఆదేశాలతో కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న నారాయణపేట ప్రభుత్వ జనరల్ దవాఖాన ను అప్పక్ పల్లి సమీపంలో హైదరాబాద్ రోడ్డు ప్రక్కన నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవన సముదాయం లోకి మార్చబడింది. కావున ఆదివారం 01-06-2025 ఉదయం నుండి ఎమర్జెన్సీ, క్యాజువలిటీ, ఐసీయు సోమవారం 02.06.2025 ఉదయం నుండి ఔట్ పేషంట్స్, ఇన్ పేషంట్స్ సేవలు అప్పక్ పల్లి సమీపంలో మెడికల్ కాలేజీ భవన సముదాయంలో అందించబడును. గర్భిణి స్త్రీలు, మరియు చిన్న పిల్లల సేవలు మంగళవారం 03.06.2025 ఉదయం నుండి అప్పక్ పల్లి సమీపంలోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో అందించబడును పాత భవనం నుండి కొత్త భవనం లోకి మార్పు దృష్ట్యా మంగళవారం 03.06.2025 ఉదయం నుండి కొన్ని రోజులు ఆపరేషన్స్ అవసరమైన వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబ్‌నగర్‌కు రెఫెర్ చేయబడుతుందని, ప్రజల భద్రతా,సంక్షేమం దృష్ట్యా తీసుకున్న ఈ మార్పులను గమనించి ప్రజలు సహకరించవలసినదిగా వారు కోరుతున్నారు

## యోగతోనే మానసిక ప్రశాంతత




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యోగ తోనే మానసిక ప్రశాంతత పొందవచ్చని కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భీమా నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని యోగాసెంటర్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు, సిబ్బందితో కలిసి యోగలో పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు కొంత సమయం యోగాకు కేటాయించాలని, యోగాతో మేధాశక్తిని పెంపొందించుకోవచ్చని వారు తెలిపారు, తప్పనిసరిగా గర్భవతులు యోగ చేయాలని సూచించారు, చిన్ననాటి నుండే పిల్లలకు యోగ పట్ల అవగాహన కల్పించాలన్నారు, సర్వరోగ నివారిణి యోగ అని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిబ్బంది, సిఎస్సి సిబ్బంది, రఘుపతి పేట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ



**వనపర్తి రాజీవ్‌చౌక్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం కొరకు స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అమరవీరుల స్థూపం నేటికీ లేకపోవడం చాలా బాధాకరమని ఎంతోమంది ప్రాణత్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది అంతటి త్యాగం చేసిన వారిని స్మరించుకోవడం మన బాధ్యత అలాంటి గొప్ప అమరవీరుల స్తూపం మన వనపర్తి లో నిర్మాణం చేసుకోవడం మనందరికీ గౌరవంగా ఉంటుంది. ఇట్టి విషయమును వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వనపర్తి పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహం పక్కల గల స్థలం లో తెలంగాణ రాష్ట్ర అమరవీరుల స్థూపం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరుతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ బి పరుశురాం, కోట్ల రవి పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తుల గడువు పొడిగింపు

### - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మీడియట్ మరియు పైచదువులు చదువుతున్న అర్హులైన ఎస్సి విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కొరకు (ఫ్రెష్-మరియురెన్యువల్) ధరఖాస్తు గడువును జూన్ 30వ తేదివరకు ప్రభుత్వము పొడిగించినదని కావునా అర్హులైనవారు గడువులోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధిఖారి కజ్జం ఉమాపతి ప్రకటనలో తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ తగిన చొరవ తీసుకొని అర్హతగల విద్యార్థులందరు గడువులోపు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు

## పేటలో ఘనంగా టిజేఎఫ్ రజతోత్సవ సంబరాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తాలో టిజేఎఫ్ నాయకులు,ఆర్డీఓ రాంచందర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిజేఎఫ్ రజతోత్సవ కేక్‌ను ఆర్డీవో కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. రజతోత్సవాలి జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.అనంతరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరం జలవిహార్ లో నిర్వహించిన రథోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివెళ్లారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష లు విష్ణు వర్ధన్ రెడ్డి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సర్గం, జిల్లా కార్యదర్శి రహీం, సభ్యులు శ్రీనివాస్, అంబదాస్, వెంకట్రాములు, మధు, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట

### - ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం - బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు అధ్యక్షులు



**లింగాల మేజర్‌న్యూస్:** అన్నదాతల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జ్ రమేష్ రావు అన్నారు. రైతులకు అండగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 14రకాల ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచుతూ రూ.2.70లక్షల కోట్ల నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో శనివారం లింగాలలోని ప్రధాన చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడి చిత్ర పటానికి రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సటదర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితోనే రైతుల సంక్షేమం సాధ్యమని అన్నారు. ప్రతి ఏడాది రైతులకు మద్దతు ధర పెంచుతూనే ఈ ఏడాది కూడా రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్,రబీ పంటలకు మద్దతు ధర పెంచుతూ 2 లక్షల 70 వేల కోట్లు భారీగా నిధులు కేటాయించిందన్నారు. క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సాగునీరు వసతి లేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటలకు క్వింటాలుకు 589 రూపాయలు పెంచడంతో చిన్న సన్నకాలు రైతులకు ప్రయోజన చేకూరిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ దేశం లోని అన్న దాతల సంక్షేమానికి వారి ఆర్థిక బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అంతే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్, విష్ణుచారి, సాయి సాగర్, మహేష్ , శేఖర్, శివశంకర్, రవి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అసంబద్ధమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

### - తపస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** జూన్ 6వ తేదీ నుంచి 19 వరకు 14 రోజులపాటు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పాఠశాలలో తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ సంవత్సరం వేసవి సెలవుల్లో కూడ ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సంప్రదిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారనీ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం( తపస్)నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ జూన్ మాసం చివరి వరకు విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది ప్రభుత్వం ప్రకటించిన బడిబాటను ప్రస్తుతం నడుస్తున్న తల్లిదండ్రుల సమావేశాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని ఉత్తర్వులను విడుదల చేస్తూ, జూన్ 13 వరకే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అవుతుంది. కాబట్టి ప్రభుత్వ పెద్దలు దీనిని ఆలోచించి ఒకవేళ సర్దుబాటు చేయాలనుకుంటే జూన్ చివరి నాటికి నమోదయ్యే విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఉపాధ్యాయుల సూచనలు వినాలని కోరారు

## జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అమలు సర్క్యులర్ జారి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే తమ ధ్యేయమని టి యు డబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు పిల్లల ఉచిత విద్య అమలుకు సంబంధించి టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో శనివారం డీఈవో గోవిందరాజుకు వినతి పత్రం అందించారు. డిఇఓ జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అమలుకు సంబంధించి సర్క్యులర్ ను యూనియన్ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టు మొదటి పిల్లలకు 100 శాతం రాయితీ రెండవ వాళ్లకు 50 శాతం ఫీజు రాయితీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఇప్పటికే యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రథమ మహాసభ ను సుమారు 200 మంది పైచిలుకు జర్నలిస్టులతో నిర్వహించామని త్వరలోనే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు రఘు గణప, నక్క శ్రీనివాస్, విద్యా శాఖ కన్వీనర్ ఆకుల రాజేష్, హెల్త్ కన్వీనర్ సంజీవ ప్రకాష్, యాదగిరి ప్రవీణ్, నరసింహ, ప్రచార కార్యదర్శి సులిగేమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి గ్రామాలలో భూభారతి సదస్సులు : తహసిల్దార్ పాండు నాయక్

**లింగాల, మేజర్ న్యూస్:** రైతుల సమస్యల సత్వర పరిష్కారానికై జూన్ 3 తేదీ నుంచి 18 వరకు గ్రామాల వారిగా భూభారతి సదస్సులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ పాండు నాయక్ శనివారం తెలిపారు. లింగాల తహసిల్దార్ పాండు నాయక్ పర్యవేక్షణలో అధికారుల బృందం జూన్ 3న వల్లభాపూర్, మానాజీపేట (రైతు వేదిక) ఏ ఆర్ ఐ అనిల్ చేపడతారని తెలిపారు. 4 న రాంపూర్ ( గ్రామపంచాయతీ) 5 తేదీన బాకారం (రైతు వేదిక) జూనియర్ అసిస్టెంట్ అమీర్ సోహెల్, 6న కోమటికుంట(రైతు వేదిక) 9న దత్తారం (గ్రామపంచాయతీ) జూనియర్ అసిస్టెంట్ హైమావతి,13న శాయిన్ పేట (గ్రామపంచాయతీ) జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, 16న జీలుగుపల్లి ( గ్రామపంచాయతీ) 17న మాడాపూర్ (గ్రామపంచాయతీ) 18 న సురాపూర్,మగ్దూంపూర్ (రైతువేదిక) రికార్డు అసిస్టెంట్ విజయలక్ష్మి భూభారతి సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. తెలకపల్లి డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి పర్యవేక్షణలో మరొక అధికార బృందం జూన్ 3న రాయవరం (గ్రామపంచాయతీ),4న అవుసలికుంట ( గ్రామపంచాయతీ) ఎంపీఎస్ఓ సైదా నాయక్, 6న కొత్త కుంపల్లి ( గ్రామపంచాయతీ), 9న (రైతు వేదిక) సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, జూనియర్ అసిస్టెంట్ సతీష్ 16, 17, 18 తేదీలలో లింగాలతో పాటు అప్పాయిపల్లి పద్మన్నపల్లి చెన్నంపల్లి ధారారం ఎంసీ తాండ శ్రీరంగాపురం ఎర్ర పెంట ఆయా గ్రామపంచాయతీలలో సర్వేయర్ రాంబాబు భూభారతి సదస్సులను నిర్వహిస్తారని వెల్లడించారు. వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటూ తగిన ఆధారాలతో భూ భారతి సదస్సులకు హాజరై భూ సమస్యల పురస్కరించుకోవచ్చునని సూచించారు.

## జూన్ 3 నుంచి 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు - డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జూన్ 3 నుంచి 11 వరకు పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని జిల్లా వ్యాప్తంగా 332 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, జిల్లా కేంద్రంలోనే ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో వివిధ సబ్జెక్టుల ఫలితాల్లో తప్పిన 332 మంది విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 11వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతాయని, మొత్తం 332 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 212 మంది బాలురు, 120 మంది బాలికలు. ఈ పరీక్షల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 1 కేంద్రాన్ని ఏర్పాటు చేశామని డిఇఓ తెలిపారు. హాల్ టికెట్లను ఇప్పటికే విడుదల చేశామని, విద్యార్థులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకొని విద్యార్థులు పరీక్షల సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కేవలం 5 నిమిషాల ఆలస్య సమయానికి మాత్రమే అనుమతిస్తారని ఆ తర్వాత అనుమతించమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు విధిగా సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు .

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు
## - రూ.9,11.816 లు హుండీ ఆదాయం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కు అమావాస్య పున్నమి కి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామి వారి హుండీలో వేసిన నగదును శని వారం లెక్కించారు.ఆలయ చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి ఈవో. మదనేశ్వర్ రెడ్డి, దేవాదాయ శాఖ పరిశీలకులు. శ్రీనివాసులు సమక్షంలో భక్తులు హుండీ లో సమర్పించిన నగదును లెక్కించగా రూ.9,11,816,లు హుండీ ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. .ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు. గోపాల్. రాఘవేంద్ర గౌని రాము భారతమ్మ. బాదం వెంకటేశ్వర్లు కురుమూర్తి వెంకటేశ్వర్ రెడ్డి ఆలయ అర్చకులు నంబి వెంకటయ్య సత్యనారాయణ అనంత విజయ్ వీరితోపాటు మహిళా సేవకులు పాల్గొన్నారు

## ధారారం ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**లింగాల, మేజర్ న్యూస్:** దారారం గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవ వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో శనివారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ప్రతిష్టించిన దేవాలయంలో ఆంజనేయ స్వామి తదితర దేవతామూర్తులను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సుదర్శన ఆచార్యులు పర్యవేక్షణలో పూజారులు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, రోగాలు ప్రభల కుండ పిల్లాపాపలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ సామూహిక యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావుడ్యా కవిత శ్రీనివాసులు గ్రామస్తులు రాజవర్ధన్ రెడ్డి, బొంది రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనువాస్ రెడ్డి,అశోక్ రెడ్డి, టీవీ యాంకర్ చిత్రలేఖ సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఎంపిక అయిన చిన్నారులకు సన్మానం



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మెట్ కి ఎంపికైన చిన్నారులను డీసీఎంఓ ఛైర్మెన్ పట్ల ప్రభాకర్ రెడ్డి సన్మానించారు. శనివారం జడ్చర్ల మినీ స్టేడియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఇటీవల సబ్ జూనియర్ 8, 10, 12 సంవత్సరాల విభాగంలో ఎంపికైన చిన్నారులను శాలువాలతో సన్మానించారు. ముగ్గురు పిల్లలకు షూ స్పాన్సర్ మరియు వాలీబాల్ నెట్ స్పాన్సర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1-6-2025 రోజు హైదరాబాద్ సికింద్రాబాద్ జిమా?నా గ్రౌండ్ లో టోర్నా మెంట్ జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కర్నాన వెంకటన్న, కరాటే శ్రీను చర్లపల్లి మాజీ సర్పంచ్ మేస్త్రి వెంకటయ్య కోచ్ శ్రీనివాస్ కింగ్ ఖాజా వై జయరాజ్ ఆనంద్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుపై అవగాహన



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాహాసిల్దార్ కార్యాలయ అధికారులకు, సిబ్బంది కి శనివారం ఆర్డిఓ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభమవుతున్న రెవెన్యూ సదస్సుపై ట్రైనింగ్ నిర్వహించినట్లు ఆర్డిఓ శ్రీను నాయక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, ఉరుకొండ, వంగూర్, చారగొండ, వెల్దండ తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు, ఆర్ ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# నారాయణపేట జిల్లాను సిఎం, అధికార్లు కలిసి ఆగంజేస్తుండ్రు

- కళాశాలలు, కార్యాలయాల తరలింపు వెనకున్న అంతర్యం ఏమిటి?
- జిల్లాపై సిఎం రేవంత్ రెడ్డి కక్షసాధింపులు మానుకోవాలి
- జిల్లాను అణగాదొక్కాలని చూస్తే బిజేపి ఉద్యమాలు తప్పవు
- నాగురావు నామాజీ బిజెపి రాష్ట్ర నాయకులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో దాదాపు 60 వేల మంది జనాభాకు ఉన్నటువంటి జిల్లా ఏరియా ఆసుపత్రిని అలాగే చిన్నపిల్లల ఆసుపత్రిని తరలింపు కార్యక్రమం చేస్తుంటే స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కేంద్రం నుండి కళాశాలలు కార్యాలయాలు ఆసుపత్రులు తరలింపు జరుగుతుంటే దీని వెనకాల ఉన్న అంతర్యం ఏమిటని కొట్లాడి తెచ్చుకున్న జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ పార్టి సీనియర్ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ హెచ్చరిక జారీ చేశారు. శనివారం జిల్లా ప్రెస్ క్లబ్ లో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్ మాజీ మండలాధ్యక్షులు సాయిబన్న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గడ్డ మీద అప్పంపల్లి దగ్గర ఉన్న జిల్లా ఆసుపత్రిని కళాశాలగా మార్చేశారు అందుకు భారతీయ జనతా పార్టీ సంతోషించింది కానీ కళాశాల పరిస్థితుల్లో చూస్తే 20 శాతం కూడా సిబ్బంది లేదు దయానియంగా మారింది నారాయణపేట మున్సిపాలిటీలో ఆసుపత్రిని తరలిస్తే పట్టణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో రోజు కనీసం వెయ్యి మందికి చికిత్స జరుగుతున్న ఆస్పత్రిని తరలిస్తే మున్సిపాలిటీ లో ఉన్న బీద ప్రజల పరిస్థితి ఏమిటి తరలించే ముందు ప్రత్యామ్నాయంగా మరొకటి చూపించాలని జిల్లా ప్రజల తరఫున కలెక్టర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక చేస్తున్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఆసుపత్రి 34 కోట్లు వచ్చాయి ఆస్పత్రి తరలించి కొత్తగా నిర్మిస్తామంటే విడ్డూరంగా ఉందన్నారు. సీఎం సొంత జిల్లాలోని కలెక్టర్ భవనం నిర్మాణనికే నాలుగు సంవత్సరాల కాలం పట్టింది ఇంకా పూర్తికాలేదని ఇది సీఎం పరిపాలన సొంత జిల్లా పరిస్థితి అని హేద్దేవ చేశారు. జిల్లా కేంద్రంలో సరఫ్ బజార్ మార్కెట్ రోడ్లు చాలా అద్వన పరిస్థితి ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా మొత్తం నాశనం అయిపోయిందన్నారు. అంగరంగవైభవంగా కలెక్టర్ సబ్ కలెక్టర్ కి బిల్డింగ్ ఉన్నాయి. కలెక్టర్ మీటింగ్ చేస్తూ ఫోటో తీసుకోవడం సరిపోతుంది తప్ప అభివృద్ధిపై ఒక లక్ష్యం అంటూ లేకుండా పోయింది. రెసిడెన్షియల్ స్కూల్ వస్తే దాన్ని కూడా తరలించే ప్రయత్నం చేస్తున్నారు. నేటికీ సైనిక్ స్కూల్ నిర్మాణం కోసం భూమి చూపించడం లేదని జిల్లా ఆస్పత్రి కట్టి కనీస 30 ఏళ్లు కూడా కాలేదు 10 ఏళ్ల క్రితమే కూలిపోతుంది దాని నాణ్యత పై ఎంక్వయిరీ చర్యలు జేరపకపోవడం ఏమిటి అన్నారు నారాయణపేట జిల్లా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిలో కక్షసాధింపు చర్యలు కలెక్టర్ ద్వారా చేయిస్తున్నారనే భావన కలుగుతుందన్నారు. యుద్ధప్రాతిపదికన మీద దృష్టి పెట్టకుండా పాలన చేత కాకుండా పోవడం వలనే ఇక్కడ నుండి కార్యాలయాలు అధికారులను తరలిస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధిని అణగదొక్కాలని చూస్తున్న తీరు మార్చుకోకపోతే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సూటిగా ప్రశ్నిస్తు జిల్లా ప్రజలకు ఏమి జరిగినా భారతీయ జనతా పార్టీ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమం చేస్తామని తెలిపారు .

# వడ్డేమాన్‌లో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** శ్రీ విశ్వవసు సంవత్సరం జేష్ఠ మాసం శుక్ల పంచమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన ప్రత్యేక పూజలు, అభిషేకలువైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ధ్యాన్ చంద్ అకాడమీ విద్యార్థులు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని జింఖానా అథ్లెటిక్స్ ప్రధాన స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ధ్యాన్ చంద్ అకాడమీ నాగర్ కర్నూల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఎంపికైనట్లు రాణా మల్లేష్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉత్సాహంగా దృఢమైన ఆరోగ్యం అద్భుతమైన సామర్థ్యాలు ప్రదర్శించడం మట్టిలోని మాణిక్యాలను వెలికి తీస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 10 సంవత్సరాల కిడ్స్ జాలిన్ త్రో విభాగంలో - కనిష్క,12 సంవత్సరాల కిడ్స్ జాలింగ్ త్రో విభాగంలో కిరణ్య ,12 సంవత్సరాల 300 మీటర్ల పరుగు పందెంలో విభాగంలో -మోక్షిత,8 సంవత్సరాల స్టాండింగ్ బ్రాడ్ జంప్ విభాగంలో - లలిత్ సుమన్ చౌహన్,10 సంవత్సరాల లాంగ్ జంప్ 5 మీటర్ల అప్రోచ్ రన్ - అమిత్ సంతోష్ చౌహాన్ ,12 సంవత్సరాల 600 మీటర్స్ పరుగు పందెంలోవిభాగంలో - అభినవ్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ధ్యాన్ చంద్ అకాడమీ క్రీడాకారులు, తల్లిదండ్రులు ,అభినందనలు తెలిపారు.

# గురుకుల ఫలితాల్లో హిందూపూర్ విద్యార్థుల ప్రతిభ



**కృష్ణ మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గురుకుల పరీక్ష ఫలితాల్లో మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని హిందూపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు గురుకులానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 5 తరగతి గురుకుల సిట్ల ఎంపికలో భాగంగా ఇటీవల విడుదల చేసిన ఫలితాలో 4వ తరగతి చదువుతున్న పి. వినయ్ కుమార్,డి భీమేష్,పి.నందిని, సింధు లు ఎంపికయ్యారని హెచ్ఎం పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉమేష్ ప్రత్యేక చోరవతో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, విద్యా ప్రమాణాలతో సామర్థ్యాలు ,నైపుణ్యాలతో కూడిన భోధన అందించడం జరిగింది ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి గురుకులాల్లో సిట్లు సాధించటం పట్ల ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అందుకుగాను ప్రత్యేకంగా కృషి చేసిన ఉపాధ్యాయులు ఉమేష్‌ను హెచ్ఎం,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ,హెచ్ఎం, పాఠశాల బృందంతో పాటు గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి ఇష్టంతో చదివితేనే విజయం సాధించగలరని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి మోదీ సర్కార్ పెద్ద పీట

**- ఖరీఫ్‌లో 14 పంటలకు మద్దతు ధర పెంపు - కేంద్రం ఎంఎస్పి కోసం రూ.2.70 కోట్లు కేటాయింపు**

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి ప్రధాని మోదీ సర్కార్ పెద్దపీట వేస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, అధ్యక్షులు నల్లే నర్సప్ప అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025 -26 వానాకాలం సీజన్ 14 పంటలకు ప్రకటించిన మద్దతు ధరలపై వారితో పాటు మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండలంలో పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాయంలో రైతులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. బిజెపి సర్కార్ దేశంలో అధికారం చేపట్టి 12 సంవత్సరాలు కాలం గడుస్తున్న రైతు కోసం మరోసారి మోదీ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతన్న సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తొందని నిరుపించిందన్నారు. సాగుచేసిన పంటల దిగుబడులకు బీజేపీ సర్కార్ మద్దతు ధర పెంచడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుపడితేనే రాష్ట్రమైన, దేశమైనా బాగుపడుతుందని నమ్మి ఆ ఒక ఆశయంతో మోదీ ముందుకు సాగుతూ దేశంలో పెట్టుబడి పై రైతులకు 50 శాతం లాభం ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే వరి ధాన్యంపై ఎంఎస్పి ని క్వింటాల్ కు 3 శాతం, తృణధాన్యాలపై 5.9 శాతం , నూనె గింజలపై 9 శాతం పెంచిన్నట్లు తెలిపారు. ఎంఎస్పి కోసం రూ.2.70 లక్షల కోట్లు కేంద్రం ప్రభుత్వం కేటాయించినట్లు పేర్కొన్నారు. ముందుగానే వర్షాకాలం ప్రారంభం కావడంతో అన్నదాతలను ప్రోత్సహించి దేశీయంగా ఉత్పత్తులను పెంచే దిశగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మన ప్రాంతంలో ఎక్కువ మొత్తంలో పండించే పంట వరిసాగుకు క్వింటాలకు రూ.2 వేల 369 పెంచడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలో అభయస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచి దగా చేస్తుందని మండిపడ్డారు. సకాలంలో రైతు భరోసా వెయ్యక ,అరకొర రైతు భరోసా తో పాటు రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. రైతన్నలకు మద్దతు ధర పెంచి కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలిచిందని జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, అద్యక్షులు నర్సప్ప ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలంటేనే భయం ఏర్పడి స్థానిక ఎన్నికలను పొస్టుపోన్ చేస్తు వస్తుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, అద్యక్షులు ధీమా వ్యక్తం చేశారు. దేశం , రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం బీజేపీ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చెట్లకు మేకులు కొట్టకండి

**- ప్రచారానికి వృక్ష సంపదను నాశనం చేస్తారా? - ఇంత జరుగుతున్న సంబంధితా అధికారులు చర్యలేవి?**







**మల్దకల్ మేజర్ న్యూస్:** చెట్లను కాపాడుకోవడం అందరి బాధ్యత, చెట్లకు మేకులు కొట్టడం వంటి పనులు చేయకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఓ మనిషి శరీరంలో బుల్లెట్ దిగి జీవితం అలాగే ఉండిపోతే ఎలా ఉంటుందో చెట్లకు మేకులు దిగితే అలాగే ఉంటుంది. చిన్న చెట్లకు మేకులు కొడితే కొన్నాళ్లకే చనిపోతాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పెద్దపల్లి గ్రామం నుంచి నాగర్ దొడ్డి గ్రామం వరకు పలు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ప్రచారం పేరుతో కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా విచ్చలవిడిగా రోడికి ఇరువైపులా ఉన్న చెట్లకు మేకులు కొట్టి కంపెనీలు పబ్లిసిటీ పోస్టర్లు బ్యానర్లు అమర్చితూ బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలకు జీవనం పోస్తుంటే ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలకు చెందిన వ్యక్తులు ఆ మొక్కల ప్రాణాలను హరిస్తున్నారు. ఎదిగిన మొక్కల్లో ఈ ఎదుగుతున్న మొక్కలు అనే తేడా లేకుండా ఇనుప మేకులతో చెట్లని సర్వనాశనం చేస్తున్నారు. చెట్లకు మేకులు కొట్టడం చేత ఎదుగుదల పూర్తిగా దెబ్బతిని చెట్టు మరణిస్తుంది. అంతేగాక ఈదురు గాలులు వీచిన సమయంలో రోళ్ళపై విరిగిపడి మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంది. కానీ అవి ఏమీ తమకు పట్టవు అన్నట్లు విత్తనాల కంపెనీ యజమానులు విచ్చలవిడిగా పోస్టర్లు బ్యానర్లు పెడుతుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని పర్యావరణ ప్రేమికుడు మండిపడుతున్నారు. కండ్ల ముందే ఇంత ఘోరం జరుగుతున్న మౌనంగా ఉండడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు కఠిన చర్యలు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరారు.

# విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిరసన**

**- ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**





**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పలు డిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ. జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఇంకా న్యాయం జరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,జమ్మన్న, గద్వాల,గట్టు,ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్,వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా,ప్రేమ్ రాజ్, దయాకర్,ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు చిన్న రాముడు,ఆశన్న జమ్మన్న, కార్తీక్ నాగరాజు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా పాలెం వెంకన్న దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జేష్ఠ మాసం శనివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. ఈరోజు12 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేశారని, శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రత కథ విన్న, పూజించిన, విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం ఉంటుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అనీఅన్నారు. ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం భక్తులకు పాలెం బాలాజీ అన్నదాన సత్రం నందు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేసినట్లు మాజీ ధర్మకర్త గాడి సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్, చక్రపాణి, ఆలయ సిబ్బంది పురుషోత్తం, ఆర్.శివకుమార్, బాబయ్య భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అథ్లెటిక్‌లో ప్రతిభ కనబరిచిన అభినాయక్ - అభినందించిన కర్వేన గ్రామస్తులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కర్వేన గ్రామానికి చెందిన జయమ్మ, బాబునాయక్ కుమారుడు అభినాయక్ తెలంగాణ రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయిలో అథ్లెటిక్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.బాల నగర్ గురుకులంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న అభినాయక్ బాలానగర్ గురుకుల స్పోర్ట్స్ అకాడమీ నుండి రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో రన్నింగ్ తో పాటు లాంగ్ జంప్ లలో ఆడినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.మంచి ప్రతిభను కనబరచిన అభి నాయక్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందిస్తూ పదివేల రూపాయల చెక్కుతో పాటు 5000 రూపాయలను చేతికి అందించారన్నారు. విషయం తెలుసుకున్న కర్వెన గ్రామస్తులు అభి నాయక్ ని అభినందించి ముందు ముందు అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ రోజే పీపీవో పత్రాల పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్:** పదవీ విరమణ పొందు తున్న ఉద్యోగుల సౌలభ్యాన్ని మెరుగు పరిచేందుకు, వారి ప్రయోజనాలను సమయానుకులంగా అందజేయడమే లక్ష్యంగా,ఉద్యోగ విరమణ చేసే పిఎఫ్ ఖాతాదారులకు అదే రోజే 'పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పీపీవో)' పత్రాలను పంపిణీ చేయనున్నట్లు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్-1 తేజ్ ప్రతాప్‌సింగ్‌యాదవ్ తెలిపారు.ఈ సంధర్భంగా హైదరాబాద్ రీజనల్ పీఎఫ్ కార్యాలయంలో 'ప్రయాస్' పేరిట జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఆయన పీపీవో కాపీలను అందజేసి మాట్లాడారు. ఇక నుండి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు తమ పెన్షన్ కోసం నెలల తరబడి వేచి ఉండకుండా ఈపీఎఫ్ వో నుండి ఇకపై మరుసటి నెల నుండే పెన్షన్ వచ్చేలా ఈ వెసులుబాటు కల్పించామని,ఈ సౌలభ్యాన్ని మహబూబ్ నగర్,రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్ లలో ఉద్యోగ విరమణ చేసే విశ్రాంత ఉద్యోగులు గమనించగలరని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్-2 వాసవి, అసిస్టెంట్ కమీషనర్ కెవిఎన్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాగతం పలికిన రేషన్ డీలర్లు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** నూతన తహసీల్దార్ గా రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించడంతో శనివారం రేషన్ సంఘం డీలర్ల మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,ఉప అధ్యక్షులు రాములు చారి వారితో పాటు తోటి ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్ డీలర్లు,యాదగిరి,నారాయణ,శ్రీనివాస్ రెడ్డి,కొౖర లింగ్య నాయక్, చెన్నారెడ్డి, దేవదానం, సర్వతంరెడ్డి రాఘవేందర్,శ్రీనివాస్ నాయక్,శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న మోదీ ప్రభుత్వం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతలా మండల కేంద్రంలో చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తొల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలాభిషేకం చేసిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల ప్రభారీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్ రబ్బీ పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ, అదేవిధంగా క్రాప్ లోన్ పై రాయితీ అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు మద్దతు ధర పెంచడంతో తెలంగాణ ప్రాంతాలలో ఉన్న సన్న చిన్న కారు రైతులకు సాగు నీరు వసతిలేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రైతుల పక్షాన సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే మాదిరిగా ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకం నుండి తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చెంచు బిడ్డలకు ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని సంకల్పంతో నరేంద్రమోడీ ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .చెంచు బిడ్డల కండ్లలో ఆనందం చూడాలని ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు . బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శ్రీను నాయక్ ,మండకారి బాలాజీ, సైదుల్, శివశంకర్, పటమర్ల రమేష్, కొండల్ గౌడ్, అంజి, రాజు, సహదేవ్, శ్రీకాంత్,శివగా, ఖాసీం, జగన్ పాల్గొన్నారు

## అమ్మాయిలకు అండగా షి టీమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని వైదిక ఉన్నత పాఠశాల, సమ్మర్ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్కు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అపరిచితులు అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే షీ టీం సెల్ నంబర్ 8712670398 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం, లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో వచ్చిన దరఖాస్తులు 573

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతీయ పథకంలో భాగంగా గోపాలపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు అందులో భాగంగా మండలంలో మొత్తం 573 దరఖాస్తులు రాగా 140 దరఖాస్తులను రిజెక్ట్ అయినవని తాసిల్దార్ పాండు నాయక తెలిపారు వాటిలో 195 దరఖాస్తులు చేయవలసి ఉన్నాయని వివరించారు కాగా ఆన్లైన్లో 55 దరఖాస్తులు పూర్తి చేశామని వాటిలో 24 మంది దరఖాస్తుదారులు ఉన్నారని తహసిల్దార్ పరిధిలో 15 మంది ఆర్డిఓ పరిధిలో 9 మందికి సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు 140 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అన్నారు సాదా బై నామ దరఖాస్తు విషయంలో హైకోర్టులో కేసు ఉన్నందున పెండింగ్ ఉన్నాయని హైకోర్టు తీర్పు అనంతరం వాటిని అమలు చేసే అవకాశం ఉందని అయితే 12- 10- 2020 నుండి 10- 11- 2020 మధ్యలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే హైకోర్టు తీర్పు అనంతరం పూర్తి చేస్తామని అన్నారు మండలంలో సాదా బై నామ పట్టా కొరకు 21 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు ప్రభుత్వ భూమి లో ఖాస్తు ఉంటూ శిస్తు చేస్తున్నామని పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని 33 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు అయితే 155 మంది సక్సెస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని పరిశీలనలో ఉన్నదని తాసిల్దార వివరించారు

## పుణ్యశ్లోక,రాజమత అహల్యా బాయి హొల్కర్ 300 వ జయంతి ఉత్సవాలు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా నుండి వైఎస్సార్ చౌక్ వరకు పుణ్యశ్లోక,రాజమత అహల్య బాయి హొల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం కన్వీనర్ రవి కుమార్ ఎక్బోటే ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ అహల్యాబాయి మహారాష్ట్రలోని అహ్మద్ నగర ప్రాంతానికి చెందిన చౌండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పాలన కాలంలో అనేక హిందూ ధర్మ కార్యకలాపాలు అద్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక ప్రత్యేక మహిళా సేనను ఏర్పరిచారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా చేశారు. అనేక చెరువులు త్రవ్వించి కాలువల ద్వారా నీరు సరఫరా చేసి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారు. తన పాలన సమయంలో అహల్యా బాయి ప్రజా సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు. ఆమె శివుని భక్తురాలు. మధ్యభారత మాళ్వా ప్రాంతాంలోనే కాక భారత దేశం అంతటా శివాలయాలు నిర్మించారు. ముస్లిం మతోన్మాదుల దాడులలో ధ్వంసమైన అనేక ఆలయాలను పునర్నిమించారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్ ఇలా అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరణ చేసారు. ఆ విధంగా హిందూ ధర్మ పునరుత్తేజానికి కృషి చేశారు. మహేశ్వర్ నేత కార్మికులను ప్రోత్సహించి మహేశ్వరం చీరలు అను కొత్త నేతను అందుబాటు లోనికి తెచ్చారు. ఈనాటికీ మహేశ్వరం చీరలు మహారాష్ట్రలోనే కాక భారతదేశం అంతటా ప్రసిద్ధి. భారతదేశ సంస్కృతి ధర్మ పరిరక్షణ కోసం వీరు చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం వీరి పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారు. ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యా బాయి హొల్కర్ విమానాశ్రయం అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,ప్రోగ్రాం కో-కన్వీనర్స్ అక్కల రమాదేవి ,శోభారాణినరేష్ గౌడ్,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, ఓబీసీ మోర్చా కార్య వర్గ సభ్యుడు అనిల్ ,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి,నాగరాజు, నాగయ్య, మహిళ మోర్చా నాయకురాలు భారతి, వెంకటమ్మా,బిజెపి నాయకులు శ్యాం రావ్,అనిల్ ,పాండు, హన్మంతరాయ, గీత రెడ్డి, నాగరాజు, నరసింహ శెట్టి, స్పందన్, మోహన్,25వార్డు శంకర్, రమేష్,అశోక్ రెడ్డి,రామకృష్ణ, వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరైయ్యారు.

## పార్టీలతో సంబంధం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### - నల్లమలలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

### - సిపిఐ 18వ మహాసభలో జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, నల్లమల్ల ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉపాధి కల్పించాలని అటవీ ప్రాంతంలో ముడి సరుకు అందుబాటులో ఉందని ప్రభుత్వాలు స్పందించి ఉపాధినిచ్చే పరిశ్రమలు నిర్మాణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలు నరసింహ డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిపిఐ 18వ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు యువతకు ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, వాస్తవానికి స్వయం ఉపాధి లేని నిరుద్యోగులకు రాజీవ్ వికాసం పథకంలో ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రైతు భరోసా పథకం కింద రుణమాఫీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమామహేశ్వరం రిజర్వాయర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 25 లక్షలు నుండి 30 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బల్మూరు మండలంలోని జిన్ కుంట స్టేజి వద్ద ఏర్పాటుచేసిన లెదర్ పార్క్ను గత 10 ఏళ్లుగా మూత పడిందని వినియోగంలోకి తీసుకొచ్చి చర్మకారులకు ఉపాధి కల్పించాలని, ఈ విషయం పైన ముఖ్యమంత్రి ప్రత్యేక తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసి విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు నేతలతో చర్చలు జరిపి ఆపరేషన్ కంగారు నిలుపుదల చేయాలన్నారు.భారత కమ్యూనిస్ట్ సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేయడం జరుగుతుందని జిల్లాలో నల్లమల ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కేశవ్ గౌడ్,డివిజన్ నాయకులు గోపాల్, నాయకులు డాక్టర్ శ్రీను, మల్లేష్ పార్వతమ్మ పాండు విష్ణు, బషీర్,రాములు, పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

### - మండల వ్యవసాయ అధికారి సురేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వేసుకునే ప్రతి రైతు వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాలని సూచించారు, పంట బీమా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, పంట బీమా చేసుకోవాలన్నారు, ప్రతి రైతు పంట మార్పిడి పద్ధతి పాటించాలని, పంట మార్పిడి పద్ధతితో అధిక దిగుబడి వస్తుందన్నారు, గత వానకాలం సీజన్ లో కల్వకుర్తి మండలంలోని 15239 మంది రైతులు 28,665 ఎకరాల భూమిని సాగు చేశారని తెలిపారు, వరి 11895 ఎకరాలు, పత్తి 14173 ఎకరాలు, మొక్కలు 1189 ఎకరాలలో పంటలు వేశారని తెలిపారు, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని పలు సూచనలు చేసినప్పటికీ రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని ఆయన పేర్కొన్నారు, కొనుగోలు కేంద్రాలను సంప్రదించిన రైతులకు మిల్లర్లు ఎలాంటి తరుగు తీయకుండా మద్దతు ధర వచ్చిందన్నారు, కల్వకుర్తి మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలలో ఇటీవల తనిఖీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, కల్వకుర్తి మండలంలో దాదాపు 35 షాపులు ఉన్నాయని ప్రతి దుఖాణాన్ని తనిఖీ చేస్తున్నామన్నారు, నకిలీ విత్తనాలు, మందులు విక్రయిస్తే ఆయా షాపుల యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగిందన్నారు, రైతులు మందులు గాని విత్తనాలు గాని కొంటె తప్పనిసరిగా రసీదు పొందాలని ఏవో సురేష్ పేర్కొన్నారు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ గ్రామాలలో వ్యవసాయ అధికారులే నిర్వహిస్తున్నారని, ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు, దీనితో పంట వేసుకునే ప్రతి రైతు ఏ ఎరువులు వాడుతున్నారు ఏ మందులు వాడుతున్నారు సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు, లూజుగా వచ్చే విత్తనాలను కొనరాదని దానితో పంట నష్టం జరుగుతుందని సూచించారు, ఎక్కడైనా లూజు విత్తనాలు క్రయ విక్రయాలు జరుగుతున్నాయని తెలిస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఏవో సురేష్ కోరారు,

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు ఉండడానికి గూడు దొరుకుతుంది



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదలకు ఉండటానికి గూడు దొరుకుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్యం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాలతో ఎక్కడ అవినీతి లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ ఖాజా మైనోదీన్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్షద్, సిరాజ్, నసీర్,పవన్, మీనాజ్ ఖాజా, సునీల్ సంఖల, మల్లికార్జున, తదితరులు లోపాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యల పరిస్కారం - సిపిఎం మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించడం ద్వారనే సాధ్యమయాయని సీపీఐ మండల కార్యదర్శి వ్నేటపల్లి రవీందర్ అన్నారు. శనివారం మండలం లోని చినముద్దునూరులో ఆగ్రామ సిపిఐ పార్టీ శాఖ మహాసభను నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నిజాం నవాబుకు వ్యతిరేకంగా జిల్లాలో విరోచితమైనటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని గుర్తు చేశారు. ఆనాటి ఉద్యమ ఫలితంగా వేలాది ఎకరాల మిగులు భూమిని నిరుపేదలైన భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ కార్యదర్శిగా విష్ణు, సహాయ కార్యదర్శిగా అంజి, కోశాధికారిగా శేఖర్లను ఎంపిక చేశారు

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ధూమపానం ఆరోగ్యానికి హానికరమని కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్వో భీమా నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొగాకు వాడడం వల్ల వచ్చే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు, ప్రతి ఒక్కరూ పాను, గుట్కా, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ పర్వతాలు, రఘుపతిపేట పి హెచ్ సి సూపర్వైజర్స్ ప్రమోద్ కుమార్, యశోద, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరామాయణ కుశలవ (యక్షగానం) నాటకం

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న సూరారం గ్రామపంచాయతీ లోని ఆదివారం రాత్రికి శ్రీ రామాయణ కుశలవా యక్షగాన నాటకం ఉంటుందని గ్రామ పెద్ద పార్థు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాకారులు మధురమైన రాగాల వనలతో కను విందు చేసే ఆటపాటలతో యక్షగానం నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న ప్రజలు, గ్రామ పెద్దలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సిసికుంటలో జూన్ 3 నుంచి భూభారతి సదస్సులు : తహసిల్దార్ కె ఎల్లన్న



**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్** మండలములోని ఆయా గ్రామాలలో జూన్ 3 నుంచి 19 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కెఎల్లన్న శనివారము ఒక ప్రకటనలో తెలిపారు జూన్ 3న ఎదులాపూర్ లో తహసిల్దార్ ఎల్లన్న 4.న. బండర్ పల్లి డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్ 5 న. ఉంద్యాల మండల గిర్ధవర్ తిరుపతయ్య సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్ 6న లాల్ కోట సీనియర్ అసిస్టెంట్ క్రాంతికుమార్ గౌడ్ మండల గిర్ధవర్ తిరుపత య్య. 9.న పర్దిపూర్. మండల గిర్ధవర్ మహమ్మద్ అమర్ ఎమ్మెస్ జె నరేందర్ 10న. పల్లమర్రి మండల గిర్ధవర్ మహమ్మద్ అమర్ ఏ ఎస్ ఓ శ్రీకాంత్ 11 న. చిన్న చింతకుంట జూనియర్ అసిస్టెంట్ వనిత ఏ ఎస్ ఓ బి శ్రీకాంత్ 12న. మద్దూరు. అల్లిపూర్. జూనియర్ అసిస్టెంట్ వనిత. జూని యర్ అసిస్టెంట్ నర్మద. జూనియర్ అసిస్టెంట్ ఎం శివ జూనియర్ అసిస్టెం ట్ జి బాలయ్య 13న. దమగ్నాపూర్ జూనియర్ అసిస్టెంట్ బాలయ్య జూనియర్ అసిస్టెంట్ శివ 16న గూడూరు జూనియర్ అసిస్టెంట్ ఎం విష్ణు రికార్డ్ అసిస్టెంట్ రాములు 17న కురుమూర్తి. సీతారాంపేట. జూనియర్ అసిస్టెంట్ ఎం విష్ణు టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు 18న నెల్లికొండి. వడ్డేమాన్. రికార్డ్ అసిస్టెంట్ దేశన్న. టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు 19న. అమ్మాపూర్ ధరణి ఆపరేటర్ ప్రశాంత్ గౌడ్ రికార్డ్ అసిస్టెంట్ దేశన్న గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కె ఎల్లన్న తెలిపారు

## ఎరువుల దుకాణాలలో నాణ్యమైన మందులను విక్రయించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని ఎరువుల దుకాణాలలో నాణ్యమైన మందులను రైతులకు విక్రయించాలని దుకాణదారులకు ఎస్సై. బి. సురేష్ సూచించారు. శనివారం అమరచింత మండలంలోని ఈర్లదిన్నెలో వెంకటేశ్వర ట్రేడర్స్‌లో ఎస్సై సురేష్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో ఎరువుల కంపెనీల ద్వారా దుకాణదారులు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్స్, ఎరువుల స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు. రైతులకు దుకాణదారులు నకిలీ పత్తి విత్తనాలను విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు. రైతులకు ఎరువులను విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలని దుకాణదారులకు సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణదారుడు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించండి

### - కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ కోట్ల రవి. పరుశురాం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అమరవీరులు వారి ప్రాణాలను త్యాగం చేయడం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది వారిని స్మరించుకునేందుకు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయాలని అందుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ కోట్ల రవి పరుశురాం వినతి పత్రం అందజేశారు.. అమరవీరుల స్థూపం ఏర్పాటు విషయమై స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ వారు కమిషనర్‌కు ఇచ్చిన ప్రతిపత్రంలో పేర్కొన్నారు. పాత బస్టాండ్ సమీపంలోని వివేకానంద గ్రహం పక్కన ఉన్న స్థలంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు పై స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.

## రైతులకు అండగా మోదీ ప్రభుత్వం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు. మంద చిన్నారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం పూలాభిషేకం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు. కె.వి రమణారెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్ రబ్బి 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ ఖరీఫ్ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ అదేవిధంగా రైతులకు క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించిన సందర్భంగా రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు పెంచడంతో తెలంగాణ ప్రాంతాలలో ఉన్న సన్న చిన్న కారు రైతులకు సాగు నీరు వసతిలేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రైతుల పక్షాన సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి ప్రభుత్వం అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇచ్చి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడానికి సహకరించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నా రూ ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గన్నోజు నరేంద్ర చారి. మండల ప్రధాన కార్యదర్శి రాజు.సీనియర్ నాయకులు కృష్ణయ్య. అనిల్ రావు. శ్రీనివాస్ రెడ్డి. నారాయణ రెడ్డి.పరశురాములు. గోపాస్ చెందు. కురుమయ్య. భాను గౌడ్. శివ. మూర్తి. రుక్మయ్య. శివశంకర్. రామకృష్ణ. శివకృష్ణ. జస్వంత్. సాయిబాబు. మల్లేష్.జానకి రాములు. కెనడి. అంజన్ రెడ్డి. నారాయణ. బాలస్వామి.తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐనీ సన్మానించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ మరవదు అని, వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జిల్లాలో సుమరు 37 సంవత్సరాలుగా వివిధ హొదాలలో పనిచేసి, పదవి విరమణ పొందిన కోదండపూర్ ఏ ఎస్ ఐ. ఎస్.కె.సైఫుద్దీన్ సోఫీనీ జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ ను పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం ఏంతో అభినందనీయం ఆని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవలను మరువమని " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని, వారు ప్రజలకు అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయని అన్నారు, పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సతీష్ కుమార్, ఆలంపూర్ సీఐ రవి బాబు మరియు ఏ.ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



**వంగూరు మేజర్ న్యూస్.** రైతుల భూ సమస్యల పరిష్కారానికై గ్రామాలలోని గ్రామపంచాయతీ రైతువేదికలల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ మురళీమోహన్ శనివారం తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూగ్రామాలలో ఈనెల మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూసమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులు తగిన ఆధారాలతో నిర్ణయించిన తేదీ ప్రకారం సదస్సులకు హాజరై భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

# ఎన్నికలంటే కాంగ్రెసోల్లకు భయం

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల ముచ్చటే లేదు**

**- ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి - పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం**



**కృష్ణ మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే చిత్తుగా ఓడిపోతామనే భయం కాంగ్రెసోల్లకు పట్టిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదిన్నర కాలం కావస్తున్న స్థానిక సంస్థల ముచ్చటే లేదని మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలతో అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్ సర్కార్ ఏడాదిన్నర కాలం పూర్తైన ఇచ్చిన హామీలో ఏ ఒక్కటి అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి, చెప్పలేని ఆక్రోశం ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవి కాలం ముగిసిన ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూనే వస్తుందని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో సర్పంచ లు లేక అభివృద్ధి పనులన్నీ నిలిచిపోయి దానికి తోడు పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి తోడు వర్షాకాలం ప్రారంభం కాబోతున్న సమయంలో వివిధ గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ,చేత చేద్దారం నీళ్ళు చేరి రోగాలు బారిన పడిన సందర్భాలేనో ఉన్నయ అన్నారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని పల్లెలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దన్ని కొనియాడారు. పల్లెలు పచ్చగా ఉంటేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందని భావించిన కేసీఆర్ గ్రామీణ ప్రాంతాలకు పెద్దపీట వేసి గ్రామాలో అనేక మౌలిక వసతులు కల్పనకు ఆయన కృషి చేశారన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అధ్వానంగా మారి పల్లెల్లో పాలకవర్గాలు లేకపోవడంతో పాలన పడకేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలకు తలకు మించిన భారంగా మారడంతో మొదట గ్రామీణ ప్రాంతాలపైనే వేటు పడటంతో అతి తక్కువ కాలంలోనే పల్లెల్లో కాంగ్రెస్ సర్కారుపై శివాలేత్తుతున్నారని విమర్శించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు ఎవ్వరూ లేరని ఆరోపించారు. అలాంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేయమని అడిగే అర్హత కాంగ్రెసోల్లకు లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు పెట్టినా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతుందన్ని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కేసీఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని , రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ డిమాండ్ చేశారు.

## అక్రమంగా గోవులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు : మరికల్ ఎస్సై రాము



**మరికల్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్కోట చౌరస్తా వద్ద అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను మరికల్ ఎస్సై తనిఖీ నిర్వహించి అనంతరం మరికల్ పోలీసులతో కలిసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై రాము మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలోని అంతర్ జిల్లా చెక్పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని వాహనాల నెంబర్లను రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గోవులను అక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా పశువులను తరలిస్తే వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ రాము తెలిపారు.

## పకడ్బందీగా రేషన్ బియ్యం పంపిణీ

**- రేషన్ బియ్యం అమ్మితే రేషన్ కార్డు కట్**

**- తహసిల్దార్ కె ఎల్లన్న**

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్** ప్రభుత్వము ముందస్తుగా పంపిణీ చేయనున్న రేషన్ బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తహసిల్దార్ కే ఎల్లన్న డీలర్లకు సూచించారు శనివారము శనివారము ఆయన మాట్లాడుతూ మండలంలోని రేషన్ షాపు దుకాణాల ద్వారా లబ్ధిదారులకు జూన్ మొదటి నుంచి నుంచి 3 నెలలకు సరిపడే రేషన్ బియ్యం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు రేషన్ కార్డుల లబ్ధిదారులు రేషన్ బియ్యం అమ్మినచో వారి రేషన్ కార్డును రద్దు చేయడము జరుగుతుందని కొన్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ హెచ్చరించారు.

## "ఫార్మ్ పాండ్"తో రైతులకు ఎంతో మేలు

**- ఎంపీడీఓ జయరాం నాయక్**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రైతులు తమ పొలాలలో"ఫార్మ్ పాండ్"నీటి కుంట ఏర్పాటుతో ఎంతో మేలు కలుగుతుందని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో రైతుల వ్యవసాయ పొలాల్లో నీటి నిల్వకై,జరుగుతున్న(ఫార్మ్ పాండ్)ఉపాధి హామీ పనులను ఎంపీఓ భద్రూనాయక్,ఏపీఓ జ్యోతిలతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉపాధి కూలీలతో తమ పొలంలో ఫార్మ్ పాండ్ ఏర్పాటు చేసుకోవడం వలన పశు వుల నీటి అవసరాలను తీర్చడానికి,చేపలను పెంచుకోవచ్చని,పొడి సీజన్లలో పంటలకు సాగునీరు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జూరాల ప్రాజెక్టుకు తగ్గుతున్న వరద ప్రవాహం



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఎగువ కురుస్తున్న వర్షాలకి ప్రాజెక్టులోకి కృష్ణమ్మ పరుగులు పెట్టింది ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ప్రవాహం తగ్గుతూ వస్తుంది జూరాల ప్రాజెక్టు స్థాయి నీటిమట్టం 9.657 పి ఎం సి లు కాగా 8.357 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు ఆవిరి రూపంలో 45 క్యూసెక్కుల నీరు కుడికాలువ ద్వారా 140 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం 26,817 క్యూసెక్కుల నీటిని వదులుచున్నారు. మొత్తం 28,067 క్యూసెక్కుల నీటిని వదులుచున్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి వాసవి క్లబ్ చేయూత

**- వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కొత్త రామకృష్ణ**





**లింగాల,మేజర్ న్యూస్:** సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి వాసవి క్లబ్ చేయుత అందిస్తుందని వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కొత్త రామకృష్ణ అన్నారు. శనివారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో గత నెలరోజులుగా లింగాల హై స్కూల్ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల తోపాటు క్రీడల అభివృద్ధికి తోడ్పటు అందించడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల దశ నుంచి క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి చదువుతోపాటు క్రీడలను సమర్థిస్తూ చూడాలని అన్నారు. విద్యార్థులు యువతకు ప్రోత్సహించే విధంగా ఈ శిక్షణా శిబిరం నిర్వహించడం హర్షణీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యత దాగివున్న క్రీడాకారులను జాతీయస్థాయిలోకి తీసుకొని రావడానికి ఈ శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. మెదడుకు పుస్తక పఠనం, శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని క్రీడలు జీవితంలో ఒక భాగంగా మలుచుకోవాలని సూచించారు. కబడ్డీలో మెలుకువలు నేర్పిస్తున్న ప్రధాన శిక్షకుడు అబ్దుల్లా తోపాటు సహాయక శిక్షకులు కంప హరీష్, ప్యారం నవీన్ లను సన్మానించారు. క్రీడాకారులకు స్నాక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రంజిత్, సభ్యులు విశ్రాంత సైనికుడు వెంకటస్వామి, సామాజిక కార్యకర్త బోయపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈతవనంను పరిశీలించిన నాయకులు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామ శివారులో శనివారం అమరచింత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సాగు చేస్తున్న ఈతవనంను నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాల సమీపంలోని ఆశ్రమం ఎదురుగా సర్వే నెంబర్ 55 లో 8 ఎకరాలలో ఈత వనమును పెంచుతూ భవిష్యత్తులో ఈత చెట్లకు కల్లును విక్రయించేందుకుగాను పెంచుతున్నట్లు నాయకులు తెలిపారు. సొంత వ్యవసాయ పొలంలో గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు ఈత చెట్లను పెంచుతున్నారు. ఈసారి ముందస్తు వర్షాలు రావడంతో ఈత చెట్లను పరిశీలించినట్లు ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు అశోక్ గౌడ్, లచ్చన్న గౌడ్, కేశం శ్రీలన్ గౌడ్, అంజి గౌడ్, రాజు గౌడ్, కేశవులు గౌడ్, కమలాకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, రామన్ గౌడ్, రాజేష్ గౌడ్ తదితరులున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350